రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: డిసెంబరు 19, 2013

# యు.పి.ఎ. పరిపాలించే ఆసక్తిని కోల్పోయిందా

**అరుణ్ జైట్లీ**

ప్రతిపక్ష నాయకులు (రాజ్య సభ)

యు.పి.ఎ. ప్రభుత్వానికి ఎదురుగాలులు వీస్తున్నాయి. దాని నిర్ణయ సామర్థ్యం ప్రశ్నార్థకముగా మారింది. ఆర్థిక వ్యవస్థ కోలుకోవడము లేదు. మంత్రుల మధ్య పొంతన లేదు. అవినీతి ప్రభుత్వం యొక్క పరపతిని దిగజార్చింది.

ప్రదాని ఏ రోజు ఒక ప్రజాదరణ కలిగిన నాయకులు కాదు. యు.పి.ఎ. తమ ముందు తరం నాయకున్ని ప్రకటించాలని యోచించినప్పటికీ అది ముందుకు సాగలేదు. ఏ కాంగ్రెస్ నాయకునితో అయినా క్రోద్దిసేపు మాట్లాడితే చాలు వారిలో నెలకొన్న నిరాశ పెల్లుబుకుతుంది. యు.పి.ఎ. ప్రభుత్వం పాలించే ఆసక్తిని కోల్పోయింది. వెనుతిరిగి పోరాడే మనస్తత్వాన్ని దాని నాయకులు కోల్పోయారు. యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క క్రియాశీలక లోపానికి మరో రెండు తప్పిదాలు తోడయ్యాయి. పదవితో వచ్చిన దురహంకారం వారి మంత్రులు, నాయకుల ప్రకటనల్లో వెలువడుతున్నది. వారు పదవి శాశ్వతం అని అనుకొన్నారు, మరో రాజకీయ ప్రత్యామ్నాయం వారిని పదవినుండి తొలగించలేదని భావించారు. విపరీతమైన ప్రచారం ప్రమాదకరం. అటువంటి ప్రచారాన్ని ప్రజలు సహించజాలరు. యు.పి.ఎ. నాయకులు మాత్రమే అటువంటి ప్రచారాన్ని కొంటున్నారు. ఇటీవల పూర్తయిన పార్లమెంటు సమావేశాల్లో దీని శక్తిలోపం, పాలనా ఆశక్తిలోపం బయటపడ్డాయి. సమావేశాన్ని కొనసాగించడానికి ప్రయత్నం కూడా చేయలేదు. ఈ సమావేశాన్ని మధ్యంతరంగా విడనాడాల్సి వచ్చింది. సభలో గందరగోళాన్ని సృష్టించిన వారు యు.పి.ఎ. సభ్యులు, వారి మిత్ర పక్షాలు, వాటి మద్దతుదారులు. లోక్పాల్ బిల్లు కొన్ని సంవత్సరాలు ఆలస్యయం అయ్యింది, దానికి కారణం, యు.పి.ఎ. ఇప్పటి బిల్లులో పొందుపరిచిన అంశాలను కొన్నింటిని ఇంతకి ముందు అంగీకరించక పోవడం. వాళ్ళు అన్నా గారి బృందంతో చర్చలను విడనాడారు. నేను ఈ బిల్లుకు 29/12/2011 నాడు ప్రతిపాదించిన సవరణలను నిరాకరించారు, అంతేగాకుండా సభను అర్ధరాత్రి నిరంతరంగా వాయిదావేసారు. సెలెక్ట్ కమితీ సలహాలను

అంగీకరించడానికి నిరాకరించారు. ఎన్నికల్లో ఎదురుదెబ్బ తిన్న తరువాత వారి దురహంకారం కుప్పకూలింది. ఇప్పుడు అవే సలహాలను పూర్తిగా అంగీకరించారు. వారి నాయకులు ఆలస్యముగా నయినా ఈ అల్లోచనా శ్రవంతిలో కలిశారు. ఈ ప్రక్రియలో ఆ నాయకుడు రెండేండ్ల ముందు తాను ఆ బిల్లుకు వ్యతిరేకంగా లోక్ సభలో చేసిన 'గొప్ప ప్రసంగం' అనే ప్రశంసలననడుకోన్న ప్రసంగాన్ని మరిచారు.

ఇప్పుడు ఎ.ఎ.పి. తో యు.పి.ఎ. వ్యవహరించాల్సిన పద్ధతి ఏమిటి? ఎ.ఎ.పి., కాంగ్రెస్ యొక్క బి-టీం అని చెప్పడం కూడా పూర్తి సమంజసం కాకపోవచ్చు. ఇప్పుడు కాంగ్రెస్ ఎ.ఎ.పి. యొక్క బి-టీం గా పరిణమించింది, అది కాంగ్రెస్ పోరాడే ఆశక్తిని కోల్పోయింది అనడానికి ఒక నిదర్శనం. తెలంగాణా విషయంలో కూడా, ఆ పార్టీ గందరగోళాన్ని కొనసాగించడానికే నిశ్చయించింది. ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచాల్సిన అవసరం విదితమే. కానీ ఆ పార్టీ రెండు పక్షాల వారి ప్రతినిదులను ఒక చోటుకు పిలిచి వారిలో ఎవరూ నిరుత్సాహం చెందకుండా ఒప్పించే శక్తిని అది కోల్పోయింది. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు, అనిర్నయ ప్రభుత్వం, అవినీతిపరమైన ప్రభుత్వం అనే మచ్చలను తొలగించే ప్రయత్నం కూడా చేయలేదు. దాని తప్పిదాలనుంది గుణపాఠం నేర్చుకోలేదు. 2జి స్పెక్ట్రం విషయంలో జె.పి.సి. రిపోర్టును చర్చకు అవకాసం ఇవ్వకుండానే నెట్టే ప్రయత్నం చేసింది. ఇటువంటి తప్పిదాలే యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క పరపతిని తుడిచేసాయి. పార్లమెంటు సమావేశం చివరి రోజున, మత కల్లోలాల బిల్లును రాజ్య సభలో ప్రవేశపెట్టేందుకు, నెట్టేందుకు హోంమంత్రి సకల యత్నాలు చేసారు. ఆ బిల్లు కుట్రపూరితమైనది. అది సమాజాన్ని రెండుగా చీల్చడానికి చేసిన యత్నం. అది రాజ్యాంగంలోని సంయుక్త పాలనా విధానానికి చుక్కెదురు. ఈ ఆలోచనలు సరైనవి కానప్పటికీ, హోం మంత్రి యొక్క చేతగానితనం వలన ఆబిల్లును ప్రేవేశాపెట్టలేక పోయింది. ఆ బిల్లు మిసాయిదాను ప్రవేశపెట్టేందుకు అవసరమైన సమయానికి ముద్రించలేక పోయింది.

ఇప్పుడు యు.పి.ఎ. ని ఒక కుంటి ప్రభుత్వంగా చిత్రీకరించడం వాస్తవాన్ని తక్కువ చేయడం అవుతుంది. అందువలన నిజానికి అది నిర్జీవ ప్రభుత్వం అని చెప్పవచ్చు.

***